క్లుప్తంగా

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ



మైక్ సెట్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాలకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ జిల్లా చైర్ పర్సన్ బట్టు మధు, చార్టెట్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డిలు మైక్ సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రామస్వామి, సభ్యులు గుండా సత్యనారాయణ, విశ్వనాథం, ఉపాధ్యాయులు ప్రసాద్, జోష్న, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు, మైహోం ప్రతినిధులు

మఠంపల్లి : రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మఠంపల్లి మండలంలోని చౌటపల్లిలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక మైహోం సిమెంట్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా వివిధ పోటీలు నిర్వహించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సూర్యనారాయణమూర్తి, పరిశ్రమ అధికారి వేణునాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.80 వేల ఆదాయం



వేలంపాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో కొబ్బరికాయలు అమ్మకం, లైబజార్ నిర్వహణ కోసం బుధవారం దేవాలయం వద్ద వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట ద్వారా ఆలయానికి రూ.80 వేల ఆదాయం లభించినట్లు ఈఓ కొండారెడ్డి తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ఆలయ నియమ నిబంధనలు పాటించి వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్, సీత, అర్చకులు నరసింహాచార్యులు, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

'మైహోం'లో ముగిసిన భద్రతా మాసోత్సవాలు

మేళ్లచెరువు : మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమలో 35వ జాతీయ భద్రతా వారోత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ బాబు హాజరై మాట్లాడారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. పరిశ్రమలో ప్రమాదాలు జరగకుండా కార్మికులు, డ్రైవర్లు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, సూర్యనారాయణ, వేణు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న లక్ష్మీనర్సయ్య

కోదాడఅర్బన్ : కోదాడ వాసవీ క్లబ్ గ్రేటర్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కోదాడలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా గుండా ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా పోలా సురేష్, కోశాధికారిగా యాదా కిరణ్‌లను ఎన్నుకున్నట్లు వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ చల్లా విజయశేఖర్, డిఐ వంగవీటి లోకేశ్వరరావు, జెడీసీ ఇమ్మడి సతీష్, ఆర్ఈసీ బండారు శ్రీనివాసరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు, భాస్కర్, వెంపటి ప్రసాద్, సత్యనారాయణ, పురుషోత్తం, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణం, మండలంలోని 66 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులకు ఘన సన్మానం



హుజూర్‌నగర్ : మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావును గజమాలతో సన్మానిస్తున్న యరగాని నాగన్న, తదితరులు



హుజూర్‌నగర్ : మంత్రి దామోదర రాజనర్సింహకు పుష్పగుచ్ఛం ఇస్తున్న చైర్‌పర్సన్ అర్చనరవి, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌ను సందర్శించి సమీక్ష నిర్వహించేందుకు వచ్చిన ముగ్గురు రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. దారి పొడవునా జేజేలు పలుకుతూ ఆహ్వానించారు. అనంతరం సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులను గజమాలతో సన్మానించారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహకు ఆర్ఎంపీల సమస్యలు, వివిధ సమస్యలపై పలువురు వినతిపత్రాలు అందజేశారు. సమావేశం అనుకున్న సమాయానికంటే గంట ఆలస్యంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీ గూడెపు శ్రీను, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మునగాల : మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

30 పడకల ఆస్పత్రి మంజూరు చేయాలి

మునగాల : మండల ప్రజలకు మరింత వైద్యసేవలు అందించేందుకు మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు కోదాడలో పర్యటిస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నర్సింహకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే పద్మావతితో కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తే జాతీయ రహదారిపై ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రికి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నల్లపాటి ప్రమీల, ఎంపీపీ ఎలక బిందు, కాంగ్రెస్ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, కొప్పుల జైపాల్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కొమ్ము ఈదారావు, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరబాబు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి

మోతె : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఎంపీపీ ముప్పాని ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి కోరారు. ఈమేరకు బుధవారం కోదాడకు వచ్చిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా కాంగ్రెస్

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మునగాల : మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : కార్యకర్తలకు, వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి అన్నారు. మునగాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నారగాని కోటయ్య గత ఏడాది మునగాల శివారులో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. కాగా, కోటయ్యకు కాంగ్రెస్ పార్టీ శాశ్వత సభ్యత్వం ఉన్నందున పార్టీ తరపున మంజూరైన రూ.రెండు లక్షల బీమా చెక్కును బుధవారం ఎమ్మెల్యే పద్మావతి మృతుడి కుమారుడు నారగాని సైదులుకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, ఐతరాజు వీరయ్య, మృతుడి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మాత రమాబాయి జయంతి



నేరేడుచర్ల : మాత రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



గరిడేపల్లి : కళాకారులను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శ్రీ మాత రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాత రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి వెంకన్న మాదిగ, కాంతయ్య, రవి, వెంకటేష్, లక్ష్మణ్, కార్తీక్, బ్రహ్మం, రాబర్ట్, వీరబాబు, గురువయ్య తదితరులు ఉన్నారు.

రమాబాయికి నివాళి

గరిడేపల్లి : మండల కేంద్రంలో రమాబాయి జయంతి వేడుకలను బుధవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలోని పరేడ్ గ్రౌండ్‌లో డప్పు వాయించి హుజూర్‌నగర్ నియోజకవర్గ పేరును దేశమంతా వినిపించిన మహిళలు కల్పన, అనురాధ, సంధ్య, రమణ, సతీష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, పెదపంగ ఉపేందర్, కొండమీది నర్సింహారావు, రామస్వామి, కృష్ణవేణి, నాగార్జున, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ జరపాలని వినతి



తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : మండలంలోని చిల్లెపల్లిలో గల ఐకేపీ కేంద్రం, పీఏసీఎస్‌లో 2020– 21 సంవత్సరంలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ డిమాండ్ చేశారు. ఈమేకు బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అప్పటి పీఏసీఎస్ చైర్మన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ నాగరాజులు మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై సుమారు లక్ష 25 వేల 772 బస్తాల ధాన్యానికి ఇతర ప్రాంతం రైతుల పేరుతో దొంగ బిల్లులు తయారు చేసి కోట్లాది రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు జిలకర రామస్వామి, మండల అధ్యక్షుడు తొక్కల నాగార్జున, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



కోదాడఅర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న దొడ్డా వెంకటయ్య

కోదాడఅర్బన్ : ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కోకన్వీనర్ దొడ్డా వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం కోదాడలోని సీపీఎం కార్యాలయంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వామపక్ష రైతు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినా రైతాంగ, కార్మిక, ప్రజల సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, సీపీఎం నాయకులు చంద్రయ్య, ముత్యాలు, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

మునగాల : ఈనెల 16న దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్, కార్మికుల సమ్మె ఉన్నందున బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మునగాల మండల పంచాయతీ అధికారి ఎస్.భూపాల్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షుడు లంజేపల్లి నాగార్జున, సభ్యులు శ్రీను, రేణుక, రాజేష్, భిక్షం, వెంకటరత్నం, వెంకటేష్ పాల్గొన్నారు.

కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

నడిగూడెం : ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ కార్మిక, కర్షక సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. బుధవారం నడిగూడెం మండలంలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేఖ తిరపయ్య, సంపతి పిచ్చయ్య, బెజవాడ గోపాల్, వెంకటి, నర్సయ్య, కనకారావు, రాణి, వెంకటమ్మ పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలి



జాన్‌పహాడ్ మేజర్ కాల్వను పరిశీలిస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్

పాలకవీడు : జాన్‌పహాడ్ మేజర్ కాలువ ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి తాగునీరు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ మేజర్ కాలువ ద్వారా విడుదలవుతున్న నీటిని పరిశీలించి మాట్లాడారు. తాగునీటి కష్టాలను తీర్చడమే లక్ష్యంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగర్ నీటి విడుదలకు శ్రీకారం చుట్టారన్నారు. మేజర్ పరిధిలోని కాల్వలకు తగు పరిమాణంలో నీరు విడుదల చేస్తూ ఆయకట్టు చివరి ప్రాంత గ్రామాలకు నీరు చేరేలా చూడాలన్నారు. ఆయన వెంట నాయకులు మాళోతు మోతీలాల్, బెల్లంకొండ నరసింహారావు, ఉపేందర్, నీటిపారుదల శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నృసింహుని నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిత్య హోమం పూర్తిగావించి శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో వధూవరులుగా అందంగా ముస్తాబు చేసి ఎదుర్కోళ్ల మహోత్స సంవాదం రసవత్తరంగా రక్తిగట్టించారు. అదేవిధంగా కల్యాణతంతులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాభంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

విద్య, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : ఖమ్మంలో ఈనెల 11, 12 తేదీలలో నిర్వహించబోయే రాష్ట్ర ద్వితీయ విద్య, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ నాయకులు భిక్షం, దుర్గాప్రసాద్, రామనర్సయ్యలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు, పలువురు అధికారులు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం



మునగాల : రేపాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి



చిలుకూరులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఈదయ్య



మఠంపల్లి : పెదవీడులో సమస్యలు గుర్తిస్తున్న అధికారులు, సిబ్బంది

మునగాల : గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మునగాల మండలంలోని రేపాల గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాలతో పాటు నర్సరీని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎస్.భూపాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గరిడేపల్లి : పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మురికి కాల్వలు శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, ప్రత్యేక అధికారి వనజ, పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలు ఏర్పాటు

మఠంపల్లి : మండలంలో ఈనెల 15వరకు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలను ప్రత్యేక అధికారులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు పెదవీడు, రఘునాథపాలెం తదితర మేజర్ గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎం.జానకిరాములు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. వీధుల్లో చెత్త తొలగించడం, మురుగు కాలువలు శుభ్రం చేయడం, గుంతలు పూడ్చటం, పాడుబడిన బావులను పూడ్చడం, తాగునీటి పైపులైన్ల లీకేజీలకు మరమ్మతులు చేపట్టడం లాంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇంటి పన్నులు నూరు శాతం వసూళ్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

చిలుకూరు : ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శులు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఈదయ్య అన్నారు. బుధవారం చిలుకూరులో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. దోమల నివారణ మందు పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెంలో గల దేవాల్‌బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల నియామకం కోసం ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఈఓ తుమ్మల వెంకటచలపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటన వెలువడిన నుంచి 25 రోజులలోపు నల్లగొండ దేవాదాయ సహాయ కమిషనర్‌కు తమ దరఖాస్తును సమర్పించాలని ఆయన ఆ ప్రకటలో పేర్కొన్నారు.

మునగాల : మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో గల రామలింగేశ్వర, రంగనాయక దేవాలయం, మాధవరం గ్రామంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలకు ధర్మకర్తల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల దేవాదాయ శాఖ అధికారి వెంకట చలపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు నేటి (గురువారం) నుంచి 25 రోజుల వ్యవధిలో సహ కమిషనర్ దేవాదాయ శాఖకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండలంలోని వివిధ దేవాలయాలకు ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఇన్‌చార్జి ఈఓ ఎంపీ లక్ష్మణరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింత్రియాలలోని శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, అడ్లూరులోని శ్రీ రామలింగేశ్వర, శ్రీఆంజనేయస్వామి ఆలయం, వెల్లటూరులోని శ్రీ పాపనాశేశ్వరస్వామి ఆలయాలకు ఆయా గ్రామాల నుంచి ధర్మకర్తల మండలి నియామకం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల ఆయా గ్రామస్తులు 20 రోజుల్లో తమ దరఖాస్తులను ఉపకమిషనర్ లేదా సహాయ కమిషనర్ నల్లగొండ వారికి పంపాలని ఆయన కోరారు.

మేళ్లచెరువు : మండలంలోని రేవూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాల, శ్రీసిద్ధలింగేశ్వర, శ్రీ ఆంజనేయ, శ్రీ రంగస్వామి దేవాలయాలకు గాను ధర్మకర్తల మండలి నియామకం చేపట్టుటకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 18వ తేదీ వరకు నల్లగొండలోని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను అందించాలని ఆ దేవాలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్‌లోకి పీఏసీఎస్ ఇన్‌చార్జ్ చైర్మన్ రంగారెడ్డి



రంగారెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన వెంకట్‌రెడ్డి

నేరేడుచర్ల : మండలంలోని చిల్లెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఇన్‌చార్జ్ చైర్మన్ గంట రంగారెడ్డి బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రంగారెడ్డికి చిన వెంకట్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్‌లు చలసాని శ్రీనివాస్‌రావు, కొడాలి భాస్కర్‌రావు, నాయకులు రామారావు, సైదులు, సత్యనారాయణ, పాండునాయక్, అజయ్, వెంకటేశ్వర్లు, వల్లపురెడ్డి, రమాదేవి, సైదానాయక్, నవీన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం అందజేత

మునగాల : మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జిల్లేపల్లి రమేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో చికిత్స నిమిత్తం బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున రూ.ఐదువేల ఆర్థికసాయాన్ని వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య చేతుల మీదుగా రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిపాపయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బిట్టు వెంకన్న, పార్టీ నాయకులు జిల్లేపల్లి వీరబాబు, దొంగరి సత్యం, కోడి నర్సయ్య, లచ్చుమయ్య, కృష్ణయ్య, ప్రసాద్, నరేష్, నాగి, రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న వైఎస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య

కొబ్బరికాయలు, లడ్డూ విక్రయానికి బహిరంగ వేలం

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మార్చి 7 నుంచి 12 వరకు స్వామివారి కల్యాణ మహోత్సవాల సందర్భంగా దేవాలయంలో లడ్డూ, పులిహోర అమ్ముకొనుటకు గాను బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. వేలాన్ని గణపవరంనకు చెందిన గాయం వినయ్‌రెడ్డి 3 లక్షల 19 వేల రూపాయలకు దక్కించుకున్నట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. కాగా గత సంవత్సరం కంటే 59 వేల రూపాయలు ఆదాయం పెరిగినట్లు తెలిపారు. కాగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, చిప్పలు సేకరించుటకు గాను సరియైన పాట రానందున వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాయల ఈఓ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన చేసి ప్రాణదాతలుగా నిలవాలి



రక్తదానం చేస్తున్న యూత్ సభ్యులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణలో బుధవారం యూత్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 15 రోజులకు ఒకసారి రక్తమార్పిడి చేయాల్సి ఉంటుందని, ప్రతిఒక్కరూ రక్తదానం చేసి పసిపిల్లల ప్రాణాలు కాపాడి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తలసేమియా ట్రస్ట్ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్లు రాజకుమార్, వినయ్‌కుమార్, నరేష్, రమణ, రఘు, యూత్ సభ్యులు సతీష్, రవి, హరీష్, రాజు, వినోద్, నాగరాజు, రవి, పవన్, మైసయ్య, నాగార్జున, శ్రీనివాస్‌రెడ్డి, మధు, చంటి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రం సందర్శన

అర్వపల్లి: రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని బుధవారం సూర్యాపేటకు చెందిన పలు విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, ఉపాధ్యాయులు, క్షేత్ర అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.